భక్తులతో కిటకిటలాడిన మెదక్ చర్చి

సందేశం వినిపిస్తున్న ఇన్‌చార్జి శాంతయ్య, ప్రార్థనల్లో పాల్గొన్న భక్తులు

మెదక్ మున్సిపాలిటీ, ఆగస్టు 11: మెదక్ చర్చి భక్తులు, పర్యాటకులతో ఆదివారం కిట కిటలాడింది. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. భక్తులు పెద్ద ఎత్తున ప్రార్థనల్లో పాల్గొన్నారు. చర్చి ప్రెసిబెటరీ ఇన్‌చార్జి రెవరెండ్ శాంతయ్య భక్తులను ద్దేశించి దైవ సందేశం వినిపించారు. పాస్టర్లు డేవిడ్, శ్రీనివాస్, జైపాల్ ఆశీర్వదించారు. ఏసయ్య భక్తిగీతాలు ఆలపించారు. ప్రార్థనల్లో చర్చి కమిటీ సభ్యులు గంట సంపత్, జాన్సన్, నోబుల్‌సన్, సువణ్‌డగ్లస్, సంశాన్ సందీప్ పాల్గొన్నారు.

గృహ ప్రవేశ వేడుకలో దుబ్బాక ఎమ్మెల్యే కొత్త

చేగుంట, ఆగస్టు 11: చేగుంటలో వడియారం మాజీ ఎంపీటీసీ బక్కిలక్ష్మీరమేశ్ నూతన గృహ ప్రవేశ వేడుకలో దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి ఆదివారం పాల్గొన్నారు. ఎమ్మెల్యే వెంట బీఆర్ఎస్ చేగుంట మండల అధ్యక్షుడు కోమండ్ల నారాయణ రెడ్డి, మెడికల్ ఆసోసియేషన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు తొడుపునూరి రాజు, జీవన్‌రెడ్డి, సోమ సత్యనారాయణ, మహ్మద్‌అలీ, అన్నం రవి, మ్యాకల చక్రపాణి తదితరులున్నారు.

ఘనంగా మహంకాళి బోనాలు

చేగుంట, ఆగస్టు 11: చిన్నశివునూర్‌లో మహంకాళి అమ్మవారికి ఆదివారం ఘనంగా బోనాలు సమర్పించారు. గ్రామంలోని ప్రతి ఇంటి నుంచి డప్పుచప్పులతో బోనాలు ఊరేగించి, అమ్మవారికి సమర్పించారు. పోతరాజుల విన్యాసాలు అలరించాయి.

రామాయంపేట అభివృద్ధికి ప్రణాళిక

మహిళలతో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్

రామాయంపేట, ఆగస్టు 11: మున్సిపాలిటీలోని వార్డుల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు తయారు చేస్తున్నామని చైర్మన్ పల్లె జితేందర్‌గౌడ్, వైస్ చైర్‌పర్సన్ పుట్టి విజయలక్ష్మి తెలిపారు. ఆదివారం బస్తీబాటలో భాగంగా 6, 8, 11వ వార్డుల్లో పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వర్షాకాలం దృష్ట్యా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలన్నారు. మెదక్ ఎమ్మెల్యే నేతృత్వంలో ప్రత్యేక నిధులు తీసుకొచ్చి సీసీ రోడ్లు, మురుగు కాల్వలు నిర్మిస్తామన్నారు. కార్యక్రమంలో కమిషనర్ దేవేందర్, కౌన్సిలర్లు యాదగిరి, గంగాధర్, అనిల్‌కుమార్, సుందర్‌సింగ్, నాయకులు కొండల్‌రెడ్డి, రాజు, యాదగిరి, శ్యాంసుందర్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

ఎండు ముఖం పడుతున్న పంటలు



వర్షాల్లేక ఎండుతున్న మొక్కజొన్న

రామాయంపేట, ఆగస్టు 11: సకాలంలో వర్షాలు కురవకపోవడంతో మొక్కజొన్న విత్తుకున్న రైతులు నిరాశకు లోనవుతున్నారు. వారం రోజులుగా వర్షాలు కురవకపోవడంతో వరి, మొక్కజొన్న పంటలు ఎండు ముఖం పడతున్నాయి. తూప్రాన్, రామాయంపేట, చేగుంట, నిజాంపేట, మనోహరాబాద్, వెల్దుర్తి తదితర మండలాల వ్యాప్తంగా వానల కోసం రైతులు ఆలయాల్లో పూజలు చేస్తున్నారు.

సేవాలాల్ మహరాజ్ గుడికి రూ.50వేల విరాళం



విరాళం అందజేస్తున్న మాజీ జడ్పీటీసీ మహేశ్ గుప్తా

ఆర్థిక సహాయం అందజేస్తున్న మాజీ జడ్పీటీసీ

శివ్వంపేట, ఆగస్టు 11: మండలంలోని తుక్యతండాలో నిర్మిస్తున్న సేవాలాల్ మహరాజ్ గుడి నిర్మాణానికి మాజీ జడ్పీటీసీ పబ్బ మహేశ్ గుప్తా రూ.50 వేల విరాళాన్ని ఆదివారం అందజేశారు. అనంతరం మహేశ్ గుప్తాను తండావాసులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు రాజేందర్ నాయక్, రవి నాయక్, నరేశ్, పూల్‌సింగ్, ప్రకాశ్, తేజ, నర్సింగ్ తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబాలకు చేయూత

మండలంలోని ఆయా గ్రామాల్లో మాజీ జడ్పీటీసీ మహేశ్ గుప్తా పలువురికి ఆదివారం ఆర్థిక సాయం అందజేశారు. శివ్వంపేటలో మృతి చెందిన చిప్ప భాగ్యమ్మ కుటుంబానికి, అనారోగ్యంతో బాధపడుతున్న కుమ్మరి ముత్యాలు కుటుంబానికి, లస్కర్ కుమార్ కుటుంబానికి, పుష్పలత కుటుంబానికి రూ.5వేల చొప్పున అందజేశారు.

నరకానికి నకళ్లు.. ఈ రోడ్లు

- అధ్వానంగా గిరిజన తండాల రోడ్లు
- మట్టి రోడ్లకు మహర్దశ ఎప్పుడో?
- ప్రయాణించాలంటే జంకుతున్న తండావాసులు
- ప్రభుత్వం, అధికారులు పట్టించుకోవాలని వినతి

రామాయంపేట మండలం దంతెపల్లి పంచాయతీలోని బిల్యా తండా రోడ్డు దుస్థితి

మెదక్ రూరల్: బురదమయంగా మెదక్ మండలం మల్కాపూర్ స్కూల్ తండా మట్టి రోడ్డు

రామాయంపేట: బురదమయంగా మారిన రామాయంపేట మండలంలోని జేంల తండా రోడ్డు

మెదక్ రూరల్: బురదమయంగా మెదక్ మండలం మల్కాపూర్ స్కూల్ తండా మట్టి రోడ్డు

రామాయంపేట/ మెదక్‌రూరల్, ఆగస్టు 11: ఆ రోడ్లపై ప్రయాణం నరకప్రాయం. చినుకుపడితే చాలు బురదమయం. చిన్నపాటి వర్షాలకే రోడ్లన్నీ చిత్తడి. ఈ రోడ్లతో రోజూ తండాల్లోని గిరిజనులు ఇబ్బందులు పడుతున్నారు. రోజూ స్కూలుకు వెళ్లేందుకు విద్యార్థులు, అనారోగ్యం బారిన పడ్డా దవాఖానకు పోలేక రోగులు నానా అవస్థలు పడుతున్నారు. తండాల రోడ్లు ఇంత అధ్వానంగా ఉన్నా పట్టించుకునే పాలకులు లేరు. నిమ్మకునీరెత్తిన అధికారులు చూస్తూ ఏమీ చేయడంలేదని తండాలవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

తండా రోడ్లతో ఇబ్బందులు

రామాయంపేట మండలం దంతెపల్లి పంచాయతీలోని బిల్యా, రాంచందర్, సుభాష్, జేంల తండాలు, మెదక్ మండలం మల్కాపూర్ పంచాయతీలోని స్కూల్ తండా రోడ్లపై నడిచేందుకు కూడా నానా ఇబ్బందులు పడాల్సి వస్తోందని వాపోతున్నారు. మల్కాపూర్‌లోని స్కూల్ తండాకు కేసీఆర్ ప్రభుత్వంలో అప్పటి ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి రోడ్డు నిర్మాణానికి రూ.కోటి 30 లక్షలు మంజూరు చేసినప్పటికీ, పనులు ప్రారంభం కాలేదు. ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు స్పందించి తండా రోడ్లను బాగు చేయాలని ఆయా తండాలవాసులు కోరుతున్నారు.

బీటీ రోడ్డు నిర్మించాలి

జిల్లా కేంద్రానికి 6 కిలోమీటర్లలో దూరంలో స్కూల్‌తండా ఉంది. రోజూ మెదక్‌కు ప్రజలు తమ అవసరాలకు వస్తుంటారు. చిన్నపాటి వర్షానికే గుంతలు పడి బురదతో నడవడానికీ ఇబ్బందులు పడుతున్నాం. అధికారులు స్పందించి బీటీ రోడ్డును నిర్మించాలి.

- మోహన్‌నాయక్, బీఆర్ఎస్ నాయకుడు, మల్కాపూర్ తండా

ప్రయాణం ఇబ్బందికరం

మా తండాకు వెళ్లాలంటే మట్టి రోడ్డుతో ఇబ్బందులు పడుతున్నాం. వానకాలం మా బాధలు మాటల్లో చెప్పలేం. మా తండా నుంచి దవాఖానకు, స్కూల్‌కు, మెదక్ వెళ్లాలంటే ఈ రోడ్డే దిక్కు. ఎన్నో రోజుల నుంచి మొర పెట్టుకున్నా పట్టించుకునే నాథుడులేడు. అధికారులు, పాలకులు సమస్యను పరిష్కరించాలి.

- గణేశ్, స్కూల్ తండా

వానకాలం వస్తే నరకమే

వానకాలం వస్తే జేంల తండాకు ప్రయాణం చేయాలంటే నరకం కనబడుతున్నది. రోడ్డంతా బురదమయంగా మారుతున్నది. దీంతో ఎక్కడికీ పోలేం. ఎన్నికలప్పుడు రోడ్డు వేస్తం, సమస్య పరిష్కరిస్తాం అంటరు. కానీ ఎవరూ ఏమీ చేయరు. రోడ్డు సరిగ్గా లేక మస్తు ఇబ్బంది అవుతున్నది. మా బతుకులు ఇంతేనా, మారవా?.

- రాంచందర్ నాయక్, జేంల తండా

మా రోడ్లను పట్టించుకోండి

తండాలకు రోడ్లు సరిగ్గా లేక అవస్థలు పడుతున్నాం. తండాలకు నిధులు మంజూరు చేసి రోడ్లు వేయాలే. వానకాలం వచ్చిందంటే ఈ రోడ్లమీద ప్రయాణం ఇబ్బందిగా ఉంటుంది. అత్యవసర సమయంలో అంబులెన్స్ కూడా రాదు. రోడ్లు వేసి తమను ఆదుకోవాలే.

- బానోత్ అంబర్య బిల్యా తండా

పాడి పంటలు బాగుండాలి

వెల్దుర్తి: కాళికామాతను దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేస్తున్న ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి



శివ్వంపేట: చెన్నాపూర్ పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠలో పాల్గొన్న నర్సాపూర్ ఎమ్మెల్యే



నర్సాపూర్: తొంట వెంకటేశ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే

- నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి
- కాళికామాతను దర్శించుకున్న ఎమ్మెల్యే

శివ్వంపేట, ఆగస్టు 11: పాడి పంటలు బాగుండాలని ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి అన్నారు. మండలంలోని బిజిలీపూర్, శివ్వంపేట, చెన్నాపూర్ తదితర గ్రామాల్లో బోనాలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. పంటలు బాగా పండి రైతుల కష్టాలు తీర్చాలని అమ్మవారిని కోరుకున్నారు. చెన్నాపూర్‌లో పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠను పూర్తిచేశారు.

రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయండి

వెల్దుర్తి, ఆగస్టు 11: స్వర్గీయ వాకిటి లక్ష్మారెడ్డి 25వ వర్ధంతిని పురస్కరించుకుని ఈ నెల 15న నర్సాపూర్‌లో నిర్వహించే రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి కోరారు. ఆదివారం వెల్దుర్తికి వచ్చిన ఎమ్మెల్యే, పార్టీ నాయకులతో కలిసి రక్తదాన శిబిరం కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వాకిటి లక్ష్మారెడ్డి స్మారకార్థం నర్సాపూర్ చాముండేశ్వరీ కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించే రక్తదాన శిబిరానికి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, లక్ష్మారెడ్డి శ్రేయోభిలాషులు తరలివచ్చి రక్తదానం చేయాలని కోరారు.

కాళికామాతకు ప్రత్యేక పూజలు

మండలంలోని మన్నెవారి జలాల్‌పూర్ గ్రామ శివారు వెల్దుర్తి–నర్సాపూర్ ప్రధాన రహదారి పక్క ఉన్న కాళికామాతను ఎమ్మెల్యే దర్శించుకున్నారు. అమ్మవారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అమ్మవారి దయతో వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని కోరారు. సీజీఎఫ్ నిధుల నుంచి ఆలయ అభివృద్ధికి రూ.10 లక్షలు మంజూరు చేయిస్తానన్నారు. వెల్దుర్తిలో హరిబాబుగుప్తా, గజం ప్రవీణ్ ఏర్పాటు చేసిన విలేజ్‌మార్ట్ సూపర్ మార్కెట్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు.

తొంట వెంకటేశ్ మృతి పార్టీకి తీరని లోటు

నర్సాపూర్, ఆగస్టు 11: మాజీ ఉప సర్పంచ్, బీఆర్ఎస్ నాయకుడు తొంట వెంకటేశ్ మృతి బీఆర్ఎస్‌కు తీరని లోటని ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి తెలిపారు. ఆదివారం పట్టణంలో నిర్వహించిన వెంకటేశ్ దశదిన కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరయ్యారు. వెంకటేశ్ కుటుంబ సభ్యులకు బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు. ఎమ్మెల్యే వెంట జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ చంద్రాగౌడ్, మాజీ జడ్పీటీసీ పబ్బా మహేశ్‌గుప్తా, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు మన్సూర్, మున్సిపల్ వైస్ చైర్మన్ నయీమొద్దీన్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు భూపాల్‌రెడ్డి, చంద్రశేఖర్, మాజీ జడ్పీటీసీ రమేశ్‌గౌడ్, మాజీ ఎంపీటీసీ మోహన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్, నాయకులు భారతి భిక్షపతి, లక్ష్మీపోచయ్య, ప్రభాకర్‌రెడ్డి, రామచంద్రగౌడ్, ఆకుల యాదగిరి, ప్రతాప్‌రెడ్డి, తోటనర్సింలు, అశోక్‌రెడ్డి, సోమప్ప, అశోక్‌గౌడ్, శంకర్‌రెడ్డి సత్యంగౌడ్, శేఖర్, శ్రీనివాస్‌రెడ్డి, శాఖారం శ్రీను, శ్రవణ్, పాండురంగం, శ్రీధర్‌రెడ్డి, అంజనేయులు, రమేశ్‌చందర్, సత్యంగౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, మాణయ్య పాల్గొన్నారు.

నేడు పాలిటెక్నిక్‌లో స్పాట్ అడ్మిషన్లు

మెదక్ మున్సిపాలిటీ, ఆగస్టు 11: మెదక్‌లోని ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో మిగులు సీట్లకు నేడు స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ భవానీ ఆదివారం ప్రకటనలో తెలిపారు. ఈనెల 9 నుంచి 11వ తేదీ వరకు దరఖాస్తు చేసుకున్న విద్యార్థినులకు సోమవారం స్పాట్ అడ్మిషన్లు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు.

హర్ ఘర్ తిరంగా..

నర్సాపూర్, ఆగస్టు 11: ప్రధాని మోదీ పిలుపు మేరకు నర్సాపూర్‌లో బీజేపీ నాయకులు హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని ఆదివారం చేపట్టారు. అంబేద్కర్ విగ్రహాన్ని శుభ్రం చేసి, పూలమాలలు వేశారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మురళీయాదవ్, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు బుచ్చేశ్‌యాదవ్, కౌన్సిలర్ యాదగిరి, నాయకులు రాజేందర్, రమణారావు, సురేశ్, చిన్న రమేశ్‌గౌడ్, పెద్ద రమేశ్‌గౌడ్, చంద్రయ్య, బాలరాజు, నగేశ్‌గౌడ్, రాజు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

రామాయంపేట, ఆగస్టు 11: మండలంలోని రాయిలాపూర్ గ్రామానికి చెందిన కుంతాలపల్లి కిష్టయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న గ్రామానికి చెందిన యువకుడు గట్టు ప్రశాంత్ అంత్యక్రియల కోసం రూ.4వేల నగదును ఆదివారం అందజేశాడు.

వనమహోత్సవం విజయవంతం: కలెక్టర్

మెదక్, ఆగస్టు 11 (నమస్తే తెలంగాణ): జిల్లాలోని 469 గ్రామ పంచాయతీల్లో ప్రభుత్వం ఈ నెల 5 నుంచి 9వ తేదీ వరకు చేపట్టిన వన మహోత్సవం విజయవంతంగా కొనసాగిందని కలెక్టర్ రాహుల్ రాజ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పారిశుద్ధ్యం, మొక్కల పెంపకం, పరిశుభ్రత, సీజనల్ వ్యాధులు, ప్లాస్టిక్ వాడకంతో జరిగే దుష్ప్రభావాలు వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించినట్లు తెలిపారు.

మురుగు నీటి సమస్య పరిష్కరించాలి

శివ్వంపేట, ఆగస్టు 11: మురుగు నీటి సమస్య పరిష్కరించాలని చెంది గ్రామంలోని ఎస్సీ కాలనీ వాసులు ఆదివారం ఆందోళన చేపట్టారు. వర్షం నీరు, మురుగంతా గతంలో చిన్న చెరువు కట్టు కాల్వలోకి వెళ్లేదని, ఈ కాల్వను రియల్ వ్యాపారాలు మూసేశారని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షపు నీరు, మురుగు అంతా ఒకే చోట చేరి దుర్గంధం వెదజల్లుతున్నదన్నారు. దీంతో తమ కాలనీవాసులు అనారోగ్యం బారిన పడుతున్నారన్నారు. పంచాయతీ కార్యదర్శికి ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదన్నారు. ఆందోళనలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎల్లం, భూపాల్, మహేశ్, మల్లయ్య, లక్ష్మయ్య, దయానంద్, పోచ య్య, రాజయ్య, నవీన్, ఆరెళ్ల నర్సమ్మ, సుజాత, మల్లమ్మ, ప్రమీల, పోచమ్మ పాల్గొన్నారు.

ఏడుపాయల ఇన్‌చార్జి ఈవోను తప్పించాలి

పాపన్నపేట, ఆగస్టు 11: విధుల్లో నిర్లక్ష్యం వహిస్తున్న ఏడుపాయల ఇన్‌చార్జి ఈవో కృష్ణ ప్రసాద్‌ను విధుల నుంచి తప్పించి, రెగ్యులర్ ఈవోను నియమించాలని భజరంగ్ దళ్ మండల అధ్యక్షుడు బోల కృష్ణ ,చరణ్, దుర్గప్రసాద్, రమేశ్, శంకర్ డిమాండ్ చేశారు. భక్తుల సొమ్ము దొంగల పాలైనా ఈవో పోలీసులకు ఫిర్యాదు చేయలేదన్నారు. ఏటా రూ.12 కోట్ల ఆదాయం వచ్చే ఏడుపాయలకు రెగ్యులర్ ఈవో లేక పోవడం దురదృష్టకరమన్నారు.

హత్య కేసులో నిందితుడికి రిమాండ్

హత్య కేసులో వివరాలను వెల్లడిస్తున్న సీఐ రేణుక

అల్లాదుర్గం, ఆగస్టు 11: వృద్ధురాలిని హత్య చేసి పారిపోయిన నిందితుడిని రిమాండ్‌కు తరలించినట్లు అల్లాదుర్గం సీఐ రేణుక తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం.. టేక్మాల్ మండలం కాదులూరు శివారులోని దత్తాత్రేయ ఆశ్రమంలో అదే గ్రామానికి చెందిన అంజమ్మ నివసిస్తున్నది. ఈ నెల 7న రాత్రి ఆశ్రమంలోని గుడిసెలో ఉంటున్న వృద్ధురాలిని, అదే గ్రామానికి చెందిన శివకుమార్ హత్య చేసి పారిపోయాడు. పరారైన నిందితుడిని పట్టుకోవడం కోసం మూడు బృందాలు ఏర్పాటు చేసి గాలింపు చేయగా, జోగిపేటలో అదుపులోకి తీసుకున్నారు. నిందితుడిని విచారించగా తానే హత్య చేసినట్లు అంగీకరించాడన్నారు. వృద్ధురాలి వద్ద ఉన్న పెన్షన్ డబ్బులు, బంగారం దొంగలించేందుకు ప్రయత్నించగా తనను గుర్తించి కేకలు వేసిందన్నారు. దీంతో ముక్కు, నోరు మూసి గొంతు నొక్కడంతో ఊపిరాడక వృద్ధురాలు మృతి చెందిందని, నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామని సీఐ తెలిపారు. హత్య కేసును ఛేదించడంలో భాగస్వాములైన టేక్మాల్ పోలీస్ సిబ్బందిని సీఐ అభినందించారు. సీఐ వెంట పెద్దశంకరంపేట ఎస్సై శంకర్, టేక్మాల్ ఏఎస్సై దయానంద్ ఉన్నారు.

ఉచిత వైద్యశిబిరాలు విజయవంతం

చేగుంట, ఆగస్టు 11: జీఎంఆర్ వరలక్ష్మీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండలంలోని చెట్లతిమ్మాయిపల్లి, పులిగుట్ట తండాలో ఉచిత వైద్యశిబిరాన్ని మేనేజర్ లక్ష్మణ్‌రావు, మాజీ సర్పంచ్ మోహన్‌రాథోడ్ ప్రాంభించారు. ఈ శిబిరాన్ని సీఎంఆర్ కండ్లకొయ్య దవాఖాన ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. జీఎంఆర్ హైవేస్ మేనేజర్ లక్ష్మణ్‌రావు, సంస్థ ప్రతినిధులు విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేశారు. కార్యక్రమంలో కోర్డినేటర్ శ్రీనివాస్, వైద్యుడు వంశీ, పీఆర్‌వో దుర్గాప్రసాద్, రాజ్‌నారాయణ, హైవే సిబ్బంది మహేశ్, నిలీశ్‌కుమార్, పాఠశాల చైర్మన్ మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

వెల్దుర్తిలో కంటి పరీక్షలు చేస్తున్న డాక్టర్

వెల్దుర్తిలో ఉచిత వైద్యశిబిరం

వెల్దుర్తి, ఆగస్టు 11: వెల్దుర్తిలో ఆక్సివిజన్ కంటి దవాఖాన మేడ్చల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. గ్రామంలోని పేదలకు ఉచితంగా కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఆపరేషన్లు అవసరం ఉన్న 20 మందిని గుర్తించారు. వైద్య శిబిరంలో డాక్టర్లు సౌజన్య, జలాల్ పాల్గొన్నారు.

చేగుంట: శిబిరంలో విద్యార్థులకు వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

పొంగిపొర్లుతున్న ఘనపురం

పాపన్నపేట, ఆగస్టు 11: ఘనపురం ఆనకట్ట ఆదివారం నుంచి పొంగిపొర్లుతున్నది. ఎగువన కురిసిన వర్షాలకు ఆనకట్టలోకి నీరు చేరి ప్రాజెక్ట్ నిండింది. ఆయకట్టు పొలాలకు అదే రువుగా మారడంతో అన్నదాతలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

బావిలో పడి రైతు మృతి

శివ్వంపేట, ఆగస్టు 11: బావిలో పడి రైతు మృతి చెందిన ఘటన శివ్వంపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆదివారం జరిగింది. ఎస్సై మహిపాల్‌రెడ్డి కథనం ప్రకారం.. మండలంలోని అల్లీపూర్ గ్రామానికి చెందిన నిమ్మల యాదయ్య (68) ఆదివారం తన పొలానికి వెళ్లి, బావి చుట్టూ గడ్డి పీకుతుండగా కాలుజారి అందులో పడి మృతి చెందాడు. మృతుడి కొడుకు శేఖర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేసినట్లు ఎస్సై తెలిపారు.

ఘనంగా శాకాహార ర్యాలీ

ర్యాలీని ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్

నర్సాపూర్, ఆగస్టు 11: మున్సిపాలిటీలో పిరమిడ్ స్పిరిచ్యువల్ సొసైటీస్ మూవ్‌మెంట్ ఆధ్వర్యంలో మహా కరుణ శాకాహార ర్యాలీని ఆదివారం ఘనంగా నిర్వహించారు. సత్యనారాయణ ఇంటిపై నిర్మించిన ధ్యాన మందిరాన్ని మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్ ప్రారంభించారు. హైదరాబాద్, సంగారెడ్డి, సిద్దిపేట్, నర్సాపూర్ పట్టణాల నుంచి యోగా, ధ్యాన గురువులు తరలివచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నయీమొద్దీన్, పీఏసీఎస్ చైర్మన్ రాజుయాదవ్, కౌన్సిలర్లు సురేశ్, యాదగిరి, పిరమిడ్ సంస్థ నాయకుడు భూపతిరాజు, ధ్యానయోధులు శ్రీనివాస్, అశోక్, గురువులు రాజేశ్వర్, పూల రాములు, భిక్షపతి, వీరప్ప, లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ జైపాల్ పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ఆత్మీయ సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు

కొల్చారం,ఆగస్టు11: కౌడిపల్లి జడ్పీహెచ్ఎస్‌లో 2001–2002 పదో తరగతి విద్యార్థులు ఏడుపాయల శివారులో సాదుర్గ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. అనంతరం గురువులు కె.రాములు, పుండరీ కంగౌడ్, టీఎన్ ప్రభాకర్, రాధాకృష్ణ, పీఈటీ శ్రీధర్‌రెడ్డి, చంద్రకళ, జానకీరాంరెడ్డి, రామకిషన్, మోహన్‌రెడ్డి, వెంకటేశం, గుండయ్య, కేశయ్యను సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా మత్స్య శాఖ డైరెక్టర్ గాండ్ల కృష్ణముదిరాజ్, భాస్కర్ చారి, కృష్ణ, దుర్గేశ్, సుధాకర్, కొట్టంల రాజు, దార అనిల్, రెడ్డికోటయ్య, వడ్లశేఖర్, బంజ శ్రీనివాస్ పాల్గొన్నారు.